కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

లింగాలఘనపురం, సెప్టెంబర్ 20 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి రాజకీయ అంశాలపై చర్చించారు. స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ స్థా నానికి ఉప ఎన్నిక తథ్యమని, క్యాడర్‌ను కార్యోన్ముఖులను చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ సూచించారు. ఇప్పటి నుంచే గ్రామాల్లో పర్యటించి బీఆర్ఎస్‌ను బలోపితం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ పజావ్యతిరేక విధానాలపై అన్నివర్గాల ప్రజలను కలుపుకుని పోరాడాలని కోరారు.

అధికారులకు అంబేద్కర్ చిత్రపటాల అందజేత

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 20 : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాలను ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కోరారు. బహుజన జ్ఞాన ప్రచార సభ కార్యక్రమలో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్డీవో డీఎస్ వెంకన్న, ఏసీపీ భీంశర్మ, మండల వ్యవసాయ అధికారి చంద్రన్‌కుమార్‌కు అంబేద్కర్ చిత్రపటాలను అందించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన ప్రచార సభ ఆర్గనైజింగ్ కార్యదర్శి జింక బాబు, భాస్కుల నర్సయ్య, గుర్రం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఎం సత్యప్రసాద్

రఘునాథపల్లి సెప్టెంబర్ 20: కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని అయ్యావారిగూడెం, కోమల్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం కిశోర బాలికలకు పోషకాహారం–రక్తహీనత పై అవగాహన కల్పించారు. సత్యప్రసాద్ మాట్లాడుతూ కోడిగుడ్లు, పాలతో పాటు బెల్లం, పల్లిపట్టి లాంటివి తీసుకుంటే రక్తహీనత నుంచి అధిగమించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలోఅంగన్‌అంగన్‌వాడీ టీచర్స్ ఎండీ. ఫాతీమాబేగం, ప్రేమలత, సుప్రియ పాల్గొన్నారు.

జనగామలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ

ర్యాలీలో మాట్లాడుతున్న ఏసీపీ పార్ధసారథి

జనగామ, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ) : మిలాద్ సోషల్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో జాష్నే–మిలాద్–ఉన్–నబీ ఐక్యత సందేశాన్ని ఇస్తూ ముస్లింలు ఊరేగింపు నిర్వహించారు. చిన్నారులు, యువకులు రంగురంగుల దుస్తులు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. సౌభ్రాతృత్వ సందేశాన్ని తెలియజేస్తూ ప్రార్ధనల అనంతరం రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ వరకు ఊరేగింపు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ఏసీపీ పార్ధసారధి ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ అన్వర్, ఇక్బాల్, బాబా, మెయిజ్, యాకూబ్, రౌఫ్, అబిడ్, రబ్బానీ, హబీబ్, అబ్దుల్లాహ్, సమద్, షకీల్, సలీం పాల్గొన్నారు.

హనుమాన్ భక్తుల సంకీర్తన

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 20 : డివిజన్ కేంద్రంతోపాటు కొత్తపల్లిలో హనుమాన్ మాలధారణ చేసిన భక్తులు శుక్రవారం వీధుల్లో సంకీర్తన చేపట్టారు. 41 రోజుల పాటు నియమ నిష్టలతో పూజలు ఆచరించిన స్వాములు వీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మహిళలు స్వాముల కాళ్లపై నీళ్లారబోసి మంగళహారతులిచ్చారు. అనంతరం హనుమాన్ భక్తులు పుణ్య క్షేత్రమైన కొండగట్టుకు బయల్దేరారు. బంగ్లా శ్రీనివాస్, ఇల్లందుల రాజు, కొలిపాక రాజయ్య పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

జనగామ రూరల్, సెప్టెంబర్ 20 : విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వృత్తి నైపుణ్యానికి మెరుగులు దిద్దాలని ఎఫ్ఐఈ చైర్మన్ డాక్టర్ ఏ రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళశాలలో ఇంజనీర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి అమలుకు కృసి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఈ గిరిధర్, ప్రొఫెసర్ హెచ్ఏజీ ప్రసాద్, కళాశాల డైరెక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూరికార్డుల స్కానింగ్ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

భూరికార్డుల స్కానింగ్‌ను పరిశీలిస్తున్న షేక్‌రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 20 : భూ రికార్డు పత్రాల స్కానింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనగామ మండల తహసీల్దార్ కార్యాలయంతో పాటు జిల్లాశాఖ గ్రంథాలయం, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షేక్‌రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ జిల్లా ల్యాండ్ రికార్డ్స్ స్కానింగ్ ప్రక్రియలో భాగంగా జనగామ మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకున్నట్లు తెలిపారు. ప్రతిరోజు రెండు వేల పత్రాలను స్కానింగ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 40 శాతం పత్రాల స్కానింగ్ పూర్తి చేసినట్లు వివరించారు. అనంతరం జిల్లాశాఖ గ్రంథాలయాన్ని తనిఖీ చేసి ఇటీవల గ్రంథాలయం పైకప్పు పెచ్చులు కూలిన గదులను పరిశీలించారు. భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో పాఠకులు, నిరుద్యోగ అభ్యర్థులు, విద్యార్థుల సౌకర్యార్థం వెంటనే అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి నివేదిక సమర్పించాలన్నారు. త్వరలోనే శాశ్వత గ్రంథాలయం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. యువత లక్ష్యంతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వంట నిర్వాహకులకు సకాలంలో బిల్లులు వస్తున్నాయా? లేదా అని ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం గౌతమ్‌రెడ్డి, తహసీల్దార్ వెంకన్న, డీటీ జగన్, పాఠశాల హెచ్‌ఎం శోభా కిరణ్, గ్రంథాలయ నిర్వాహకుడు కృష్ణ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన పాలకుర్తి ఆలయ ఈవో

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాను శుక్రవారం కలెక్టరేట్‌లో పాలకుర్తి సోమేశ్వరాలయ ఇన్‌చార్జి ఈవోగా బాధ్యతలు చేపట్టిన ఎస్ మోహన్ బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రస్తుతం మోహన్‌బాబు మత్స్యగిరి లక్ష్మినర్సింహస్వామి ఈవోగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన వెంట సోమేశ్వరాలయ అర్చకుడు డీవీఆర్ శర్మ తదితరులు ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 20 : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఏసీడీపీవో సత్యవతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, కిచెన్ గార్డెన్ పెంచాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మనోహర, అంగన్‌వాడీ టీచర్లు గణపురం కవిత, వనజ, జ్యోతి, లక్ష్మి, భాగ్యలక్ష్మి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భారతీదేవి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు బాధ్యతను బీమా కంపెనీలకు ఇవ్వొద్దు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 20 : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల అమలు బాధ్యతను ప్రభుత్వం బీమా కంపెనీలకు ఇవ్వొద్దని ఆ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వంగూరి రాములు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఎద్దైనా ప్రమాదం జరిగి మరణించినా, శాశ్వత లేదా పాక్షిక అంగవైకల్యం ఏర్పడినా నాలుగు రకాల పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అయితే ఇన్సూరెన్స్ కంపెనీలకు వీటి అమలు బాధ్యతను ప్రభుత్వం అప్పగించేందుకు యత్నిస్తున్నదని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం మార్చుకునే వరకు భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చిట్యాల సోమన్న, జోగు ప్రకాశ్, తాండ్ర ఆనందం, గంగరబోయిన మల్లేశ్ రాజ్, పాము కృష్ణమూర్తి, మేడ నర్సింహులు, రాములు, యాదగిరి, కృష్ణ, సుధాకర్, రాజు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలి : డీపీవో

సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో స్వరూపారాణి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 20 : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించారు. స్వరూపారాణి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో స్వచ్చతాహీ సేవా కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం కేజీవీబీని ఆమె సందర్శించి విద్యార్థులకు బోధనా విధానాన్ని అమె పరిశీలించారు. భోజన నాణ్యతను పరిశీలించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డెంగ్యూ, టైఫాయిడ్ నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బచ్చన్నపేట జీపీకి పర్మినెంట్ కార్యదర్శిని నియమించాలని కాంగ్రెస్ నాయకులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, ఆల్వాల ఎల్లయ్య ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శులు నర్సింహాచారీ, రూపాచైతన్య, మోకు కవిత, సౌజన్య, సతీశ్‌రెడ్డి, దేవిప్రసాద్, అనిల్‌రాజు, భాను పాల్గొన్నారు.

సిద్దేశ్వరస్వామిని దర్శించుకున్న డీపీవో

మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి శుక్రవారం దర్శించుకుచి పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వరూపారాణిని ఆలయ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి ఓంనమఃశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సిబ్బంది భానుప్రకాశ్ రెడ్డి,లక్ష్మీకాంతరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారదర్శకంగా రేషన్ పంపిణీ చేయాలి

పాలకుర్తి,సెప్టెంబర్20: రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు పారదర్శకంగా వ్యవహరించాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో రేషన్ డీలర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ రేషన్‌షాపుల ముందు రేషన్ స్టాక్, ధరల పట్టికను ఉంచాలన్నారు. బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం శ్రీనివాస్‌ను సన్మానించారు. డీటీ వేణుగోపాల్‌రెడ్డి ఆర్ రాకేశ్, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కమ్మగాని రమేశ్‌గౌడ్, అధ్యక్షుడు చత్రు, కార్యదర్శి వెంకటేశ్వర్లు, నారాయణ, రఘురాం, యాకయ్య, సోమేశ్వర్, పార్వతి పాల్గొన్నారు.

బమ్మెర జాబితాలో ఎల్లమ్మగడ్డ ఓట్లను తొలగించాలి

పాలకుర్తి, సెప్టెంబర్20: మండలంలోని బమ్మెర గ్రామ పంచాయతీ ఓటర్ జాబితాలోని ఎల్లమ్మగడ్డ ఓట్లను తొలగించాలని మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ దార శారద శంకరయ్య కోరారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ 2018లో నూతన గ్రామ పం చాయతీ ఏర్పాటులో భాగంగా ఎల్లమ్మ గడ్డ తండాను అయ్యగారిపల్లి జీపీ పరిధిలోకి కలిపారన్నారు. అయ్యగారిపల్లి గ్రామపంచాయ తీ పరిధిలో ఓట్లను కలుపాలని కోరారు. మాజీ ఎంపీటీసీ కృపాకర్, జోగు గోపి, గుడికందుల నరేశ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఎంపిక

పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 20 : రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు శివునిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. దీనికి సంబంధించిన వివరాలను హెచ్‌ఎం కుసుమ రమేశ్ తెలిపారు. ఈ నెల 11న జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎన్ సాత్విక్, జీ తేజ, డీ చరణ్, బీ ఇందు, వినయ్, మణి, ప్రసన్న పాల్గొని ప్రతిభ చూపడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 22 ,23 తేదీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగే పోటీలకు వెళ్తారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొండ రవి తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ భగత్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి, పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు జొన్నల రాజేశ్వర్ అభినందించారు.

బీఆర్ఎస్ నాయకుడి వివాహ వేడుకకు హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి

వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, సెప్టెంబర్ 20: మండలంలోని కోలుకొండకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మహ్మద్ ఖాసీం కుమారుడు జహంగీర్ వివాహ వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్ఎస్‌మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, కోతి ప్రవీణ్, కారుపోతుల భిక్షపతి, పాము మోహన్, యాదగిరి, కృష్ణమూర్తి, మేకల సంపత్, ఇంద్రస్వామి, రాజన్న, మాచర్ల బాబు, ఎల్లేశ్, బోనగిరి యాకస్వామి, నలుగూరి పరుశరాములు, సతీశ్, రవి, మహేందర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

కొడకండ్ల : మండలంలోని రామవరానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుంబాల లక్ష్మణ్‌జీ వారం రోజుల క్రితం మరణించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. లక్ష్మణ్‌జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరోవైపు రంగాపురం గ్రామానికి చెందిన కుందూరు పురుషోత్తంరెడ్డి ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము, నాయకులు దీకొండ వెంకటేశ్వర్ రావు, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, చెంచు రాజిరెడ్డి,బాకి ప్రేమ్ కుమార్, భూక్యా మంగ్యానాయక్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

నర్మెట, సెప్టెంబర్ 20 : మండలంలోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాల నుంచి ఇటీవల పదోన్నతిపై బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రధానోపాధ్యాయుడు దూడల రమేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి కాంప్లెక్స్ ఉపాధ్యాయురాలు సామల కమల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గొట్టం రాజశ్రీ, కొలిపాక సమ్మయ్య, నరహరి పాల్గొన్నారు.

విషజ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

పాలకుర్తి, సెప్టెంబర్ 20: విష జ్వరాలు, డెంగ్యూ, మల్లేరియాపై అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది ప్రజలకు సూచించారు. శుక్రవారం మండలంలోని శాతాపురంలో రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఎంఎల్‌హెచ్‌పి మౌనిక, ఏఎన్‌ఎం సునంద మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనారోగ్యంగా ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిం చారు. పంచాయతీ కార్యదర్శి మహేశ్, ఆశ కార్యకర్తలు కంజర్ల మంజుల, పసు లాది సుమలత, పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణకు జాగ్రత్తలు పాటించాలి : ఎస్సై

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎస్సై నవీన్‌కుమార్

చిల్పూరు, సెప్టెంబర్ 20 : సైబర్ నేరాల నియంత్రణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఫోన్లు వస్తే మాట్లాడొద్దని, లింకు పంపినా ఓపెన్ చేయొద్దన్నారు. ముఖ్యంగా రైతులు, హమాలీలు, వ్యాపారులు మోసాలకు గురవుతున్నారని ఆయన తెలిపారు. సైబర్ మోసాలకు గురైతే 1930 నంబర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సంపత్, పోలీస్ సిబ్బంది వీరన్న పాల్గొన్నారు.

రూ.1.72 లక్షలకు సీతాఫలాల వేలం

బచ్చన్నపేట, సెప్టెంబర్ 20 : మండలంలోని మన్‌సాన్‌పల్లిలో శుక్రవారం సీతాఫలాల వేలం నిర్వహించారు. స్థానిక ఫారెస్టు రేంజ్ అధికారి కొండల్‌రెడ్డి సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో వేలం నిర్వహించారు. ఈ సీజన్‌కు గాను రూ.1.72 లక్షలకు సీతాఫలాల సేకరణ వేలాన్ని వెంకటేశ్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారి ధర్మరాజు, రమేశ్, పంచాయతీ కార్యదర్శి మధు, కారోబార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఖిలాషాపురంలో 11 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్

పోలీసుల అదుపులో నిందితులు, సీజ్ చేసిన బియ్యం

రఘునాథపల్లి, సెప్టెంబర్ 20: నింబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న సుమారు 11 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కిలాషాపురంలో పోలీసులు శుక్రవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా టాటాఏస్ వాహనంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పుట్టగూడేనికి చెందిన మాలోత్ వెంకటేశ్, భూక్యా రమేశ్ కనిపించారు. వీరు స్థానికంగా కొనుగోలు చేసి నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని కత్తి రమ ఇంటి వద్ద ఉంచారు. సుమారు 11 క్వింటాళ్ల బియ్యాన్ని టాటా ఏస్ వాహనంలో లోడ్ చేస్తుండగా పోలీసులు గుర్తించారు. దీంతో బియ్యాన్ని సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్‌యాదవ్ తెలిపారు. నిషేధిత గుట్కా, గంజాయిని ఎవరైనా తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే పల్లా పరామర్శ

విజయ్‌ని పరామర్శిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ) : అనారోగ్య కారణాలతో జనగామలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పట్టణ నాయకుడు తిప్పారపు విజయ్‌ని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన యోగక్షేమాలను తెలుసుకున్నారు. 11వ వార్డులో బీఆర్ఎస్ నాయకుడు కుందా గోపాల్ ఇంటికి వెళ్లి పరామర్శించారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలంలోని తమ్మడపల్లికి చెందిన బాదం లక్ష్మయ్య, కడుదుల బసవయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకొని మృతు ల కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు.

డాక్టర్ల కొట్లాటపై డీఎంహెచ్‌వో విచారణ

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

దవాఖానలో విచారణ జరుపుతున్న రవీందర్‌గౌడ్

పాలకుర్తిరూరల్,సెప్టెంబర్ 20: డాక్టర్ల కొట్లాట శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో శుక్రవారం ప్రచురించిన కథనంపై వైద్యాధికారులు స్పందించారు. దీనిపై డీ ఎంహెచ్‌వో రవీందర్‌గౌడ్ పాలకుర్తి సీహెచ్‌సీ, పీహెచ్‌సీని సం దర్శించి విచారణ చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీసీహెచ్ఎస్ వీరాంజనేయులు, డిప్యూటీ డీఎంహెచ్‌ఎం సుధీర్ సందర్శించారు. సీహెచ్‌సీ, పీహెచ్‌సీ డాక్టర్లు పరమేశ్వరి, స్ఫూర్తి స్పందనతో మాట్లాడారు. మరోసారి గొడవలు జరిగితే చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

రేపు దేవరుప్పలలో శాంతియుత సద్భా వన ర్యాలీ

దేవరుప్పుల, సెప్టెంబర్ 20: విశ్వకల్యాణం కోసం మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గంటలకు శాంతియుత సద్భావన ర్యాలీ నిర్వహించనున్నట్లు శివశక్తి పిరమిడ్ ధ్యాన మందిరం నిర్వాహకులు చిలుకూరి రామాదేవి– సత్యనారాయణ దంపతులు తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రజల్లో భక్తిభావంతో పాటు ధ్యానం విశిష్టత, పిరమిడ్ శక్తి, శాఖాహార ఆవశ్యకత, ప్రకృతి, మూగజీవాల పరిరక్షణే ధ్యేయంగా ర్యాలీ కొనసాగుతుందన్నారు. అనంతరం తెలంగాణ సేవాదళ్ అధ్యక్షుడు భూపతి రాజుచే ఆత్మజ్ఞాన సందేశం ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో శివశక్తి పిరమిడ్ సభ్యులు అప్పిడి కలమ్మ, సోమిరెడ్డి దంపతులు పాల్గొన్నారు .

జీపీలకు నిధులు విడుదల చేయాలి

లింగాలఘనపురం, సెప్టెంబర్ 20 : గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని గ్రామ కార్యదర్శులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, ఎంపీవో రఘురామకృష్ణకు వినతిపత్రాలను అందించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజూ పారిశుధ్య నిర్వహణకు తాము అప్పుతెచ్చి పనులు చేయిస్తున్నామని తెలిపారు. చిన్న పంచాయతీల్లో నాలుగు నెలల నుంచి సిబ్బందికి వేతనాలను చెల్లించడం లేదన్నారు. విద్యుత్ బిల్లులు, ట్రాక్టర్ ఈఎంఐలు చెల్లించ లేకపోతున్నామన్నారు. బతుకమ్మ, దసరా ఉత్సవాలకు నిధులు విడుదల చేయాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అతిథి భోజనం

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 20 : మండలంలోని హిమ్మత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హెచ్‌ఎం మంగు జయప్రకాశ్ శుక్రవారం చికెన్‌తో అతిథి భోజనాన్ని అందించారు. ఈ సంరద్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు ఔత్సాహిక దాతలు అతిథి భోజనం పేరిట వెజ్, నాన్ వెజ్ భోజనాలను అందిస్తున్నారన్నారు. తనకు గెజిటెడ్ హెచ్‌ఎంగా పదోన్నతిపై వచ్చిన సందర్భంగా విద్యార్థులకు అతిథి భోజనం అందించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, వసంత, వెంకటస్వామి, జితేందర్, ఉపేందర్, వనజాత, మంజుల, వంశీకృష్ణ, మాధవి, ప్రశాంత, ఎండీ జహీరుద్దీన్, హరిప్రసాద్, సీఆర్పీ రమాదేవి పాల్గొన్నారు.

కేజీబీవీల్లో 17 మందికి నియామక పత్రాలు

నియామక పత్రాలతో ఉపాధ్యాయులు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 20 : జిల్లాలోని పలు కేజీబీవీ పాఠశాలల్లో సీఆర్టీ, పీజీ సీఆర్టీ, ఎస్‌వో పోస్టులకు అర్హత కలిగిన 17 మంది అభ్యర్థులకు స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో నియామక పత్రాలు అందించారు. దీనికి సంబంధించిన వివరాలను డీఈవో కే రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 21 పోస్టులు ఖాళీగా ఉండగా, వీటిలో 17 మందిని నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. మిగతా పోస్టులకు రోస్టర్ ప్రకారం అర్హత గల అభ్యర్థులు లేకపోవడంతో వాటిని క్యారీ ఫార్వర్డ్ చేసినట్లు రాము తెలిపారు. బాలికల విద్య బలోపేతానికి కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు.

'రాజకీయంగా ఎదుర్కోలేకే తనపై తప్పుడు కేసు'

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 20 : రాజకీయంగా ఎదుర్కోలేకనే తనపై తప్పుడు కేసు పెట్టారని బీఆర్ఎస్ మండల అధికారి పెంతల రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బాలుడు బక్కం వరుణ్ సందేశ్‌కు వినాయక నిమజ్జనం సందర్భంగా కూల్ డ్రింక్‌లో మద్యం తాగించారని తనపై, పెంతల మహేశ్‌పై తప్పుడు కేసు పెట్టారని ఆరోపించారు. బాలుడి తండ్రి బక్కం కర్ణాకర్ కేవలం రాజకీయ కక్షతోనే ఫిర్యాదు ఇచ్చారని, విచారణ చేయకుండానే పోలీసులు కేసు నమోదు చేశారని రాజ్ కుమార్ అన్నారు. దీనిపై పోలీసులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ వితరణ

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 20 : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రభుత్వ మండల ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం స్థానిక సెయింట్ పీటర్ పాల్ చర్చి ఫాదర్ రాచమళ్ల ఇన్నారెడ్డి నోట్ బుక్స్ అందించారు. తన తల్లిదండ్రులు దివంగత జోజిరెడ్డి–జోజమ్మ దంపతుల జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. హెచ్‌ఎం రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోషకాహారంపై కేజీబీవీలో అవగాహన

చిల్పూరు,సెప్టెంబర్ 20 : మండలంలోని రాజవరంలోని కేజీబీవీలో పోషణ్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం విద్యార్థులతో అధికారులు సమావేశం నిర్వహించారు. పోషకాహార లోపంతో రక్తహీనతపై వివరించారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ఫ్లోరెన్స్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మల్లీశ్వరి, కేజీబీవీ ఎస్‌వో ప్రశాంతి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రాజయ్య పరామర్శ

చిల్పూరు,సెప్టెంబర్ 20 : మండలంలోని వంగాలపల్లికి చెందిన బీఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షుడు ఆరూరి రవిచందర్ తండ్రి అరూరి యాదగిరి అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చాగల్ మాజీ ఎంపీటీసీ కనకం స్వరూప గణేశ్, స్టేషన్ ఘన్‌పూర్ మండల యూత్ అధ్యక్షుడు గుండె మల్లేశ్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి తాటికాయల చిరంజీవి, ధర్మసాగర్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు సుమన్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గుర్రపు ప్రవీణ్, నాయకులు అరూరి కార్తిక్, గాదె రాజు, గణేశ్, రమణ పాల్గొన్నారు.

నీటి గుంతలోపడి జెర్సీ ఆవు మృతి

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 20 : మండలంలోని ఇందిరానగర్‌లో రైతు చింత ఐలయ్యకు చెందిన ఆవు నీటి గుంతలో పడి మృతి చెందింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే శుక్రవారం వ్యవసాయ బావి వద్ద జెర్సీ ఆవును చెట్టుకు కట్టేసి ఇంటికి వెళ్లాడు. మధ్యాహ్నం వచ్చి చూడగా పక్కనే ఉన్న రిజర్వాయర్ నీటి గుంతలో పడి మృతి చెందిందని ఐలయ్య తెలిపారు. దీంతో రూ. 80 వేలు నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All-

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

WANTED

★ We are Hiring **PHARMACIST** (B.Pharmacy/M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must.Receptionist with 1Year experience(Min)Anaesthesia Technician with 2 Year experience(Min) Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: **7337222096**.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565